


తెలుగు దిన పత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

## నిజామాబాద్

ఆదివారం 18 ఫిబ్రవరి 2024 పేజీలు 8




- 12 ప్లాట్లు కబ్జా, రిజిస్ట్రేషన్లు
- నకిలీ పత్రాలతోనే రిజిస్ట్రేషన్లు
- జిల్లా కలెక్టర్, కోర్ కమిటీకి నివేదిక
- రిజిస్ట్రేషన్ శాఖకు లేఖ

### వెలుగులోకి ఎన్ఎస్ఎఫ్

# అక్రమ కబ్జాలు

"ప్రజాజ్యోతి" కథనానికి స్పందించిన అధికారులు

బోధన్‌లోని ఎన్ఎస్ఎఫ్ ప్లాట్ల మాయజాలం వెలుగులోకి వచ్చింది. నకిలీ పత్రాలతో ఏకంగా రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ఎన్ఎస్ఎఫ్ కార్మికులకు చెందాల్సిన ప్లాట్లను తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్లు చేయడం విశేషం. శుక్రవారం "ప్రజాజ్యోతి" దినపత్రికలో "ఎన్ఎస్ఎఫ్ స్థలాలు హాంఫట్" కథనం ప్రచురితం అయింది. దీనిపై స్పందించిన ఎన్ఎస్ఎఫ్ కోర్ కమిటీ సభ్యులు, ఇంచార్జి అధికారి విశ్వనాధం శుక్రవారం విచారణ చేపట్టారు. బోధన్ మండలం ఫాండుఫారం శివారులోని ఎన్ఎస్ఎఫ్ స్థలాలను పరిశీలించారు. ఎనిమిది బ్లాక్‌లలో జీరో ప్లాట్లుగా ఉన్న 77 ప్లాట్లు ఖాళీగా ఉన్నాయి. వీటిపై కన్నేసిన వారు 2003 నుంచి 2012 వరకు జరిగిన రిజిస్ట్రేషన్లను సైతం గుర్తించారు. వీటిలో 12 ప్లాట్లు కబ్జాకు గురైనట్లు గుర్తించారు. వీటిని నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. కబ్జా చేసుకోవడమే కాకుండా ఏకంగా రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించిన కోర్ కమిటీ అధికారులు అసలు విషయాలను వెలుగులోకి తీసుకువచ్చారు.

(నిజామాబాద్ బ్యూరో - ప్రజాజ్యోతి - ఏడ్ల సంజీవ్)

### ప్లాట్లు మాయం...

బోధన్ మండలం ఫాండుఫారం శివారులోని ఎనిమిది బ్లాక్లులో ఉన్న 12 ప్లాట్లను కబ్జా చేసుకోని రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. "ఏ" బ్లాక్‌లో 38 ప్లాట్లు ఉండగా వాటిలో రెండు ప్లాట్లు కబ్జా చేసుకున్నారు. ప్లాట్ నంబరు 59, 86 ప్లాట్లు, "బి" బ్లాక్‌లో 9 ప్లాట్లు ఉండగా మూడు ప్లాట్లు మాయం అయ్యాయి. 11, 71, 146 ప్లాట్ నంబర్లను రిజిస్ట్రేషన్లు చేసారు. "సి" బ్లాక్‌లో 14 ప్లాట్లు ఉండగా అయిదు ప్లాట్లు అక్రమంగా కబ్జాకు గురయ్యాయి. వీటి నంబర్లు 20, 49, 88, 117, 244 ప్లాట్లు తప్పుడు పత్రాలతో అమ్మకాలు జరిపారు. "ఈ" బ్లాక్లులో 8 ప్లాట్లు ఉండగా 94వ నంబర్ ప్లాట్ కబ్జాకు గురి అయింది. అలాగే "ఎఫ్" బ్లాక్‌లో 133వ ప్లాట్ కబ్జా చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇలా ఎనిమిది బ్లాకులలోని 77 ప్లాట్లలో 12 ప్లాట్లు కబ్జా చేసుకోని రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు.



ఎన్ఎస్ఎఫ్ స్థలాలు హాంఫట్

### ఏం జరిగింది... ఏలా జరిగింది..?

ఎన్ఎస్ఎఫ్ ప్లాట్లు మాయం కావడం వెనుక ఓ దళిత నాయకుడు, మరో బిఆర్ఎస్ నాయకుడి పాత్ర ఉన్నట్లు దాదాపుగా

మిగతా 2లో..

### పోలీసు అధికారి భూమి కబ్జా



# అక్రమ మైనింగ్‌లపై పోలీసుల దాడులు

అక్రమ మైనింగ్‌లపై పోలీసుల దాడులు చేసి పలువురిని అదుపులోకి తీసుకున్నారు. నిబంధనాలకు విరుద్ధంగా కొనసాగుతూ, స్థానికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న క్వారీలపై శుక్రవారం దాడులు నిర్వహించారు. పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించారు. జిల్లాలో మైనింగ్ మాఫీయా తీరు రోజుకోక రకంగా మారుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మైనింగ్ అధికారులు లోసుగులు పూర్తిగా బయట పడుతున్నాయి. సీపీ కల్మేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ బృందాలు విస్తృతంగా దాడులు చేస్తు కేసులు నమోదు చేస్తున్నారు. వాస్తవంగా మైనింగ్ అధికారులు దాడులు చేసి నిబంధనాలకు విరుద్ధంగా పని చేస్తున్న క్వారీలను మూసివేయించాలి. కానీ నెలసరి మాముళ్లకు కక్కుర్తి పడిన అధికారులు వాటివైపు కన్నెత్తి చూడటం లేదు. స్థానికులు ఫిర్యాదు చేసిన తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. కానీ సీపీ కల్మేశ్వర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత పరిస్థితి అందుకు భిన్నంగా మారింది. ప్రత్యేక బృందాలతో దాడులు చేయించి మరి కేసులు నమోదు చేస్తు క్వారీలను మూయిస్తున్నారు. ఇటీవల బోధన్, మోస్రా, మాక్లూర్‌లలో దాడులు చేసారు. అలాగే శుక్రవారం భీంగల్ మండలం మెండోరాలోని రెండు క్వారీలలో స్థానిక పోలీసులతో కలిసి దాడులు చేసారు. ఈ క్వారీలు నిబంధనాలకు విరుద్ధంగా కొనసాగడమే కాకుండా అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. దీనిపై స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయింది. దీంతో కొందరు బాధితులు సీపీకి ఫిర్యాదు చేయడంతో దాడులు చేసినట్లు సమాచారం. అయితే శుక్రవారం జరిగిన దాడులను పోలీసులు గుట్టుగా ఉంచారు. ఈ దాడులలో క్వారీలను నిర్వహిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు భీంగల్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తుంది.

- పోలీసుల అదుపులో ముగ్గురు నిర్వహకులు
- కబ్జా చేసి మరి మైనింగ్ నిర్వహణ
- బిఆర్ఎస్ కీలక నేత అండతో మైనింగ్
- పదేళ్లుగా పోలీసు అధికారి గోడు వినని అధికారులు
- సీపీ చర్యలు అసలు బాగోతం బయటకు
- ఊపిరి తీస్తున్న మైనింగ్ క్వారీ

(నిజామాబాద్ బ్యూరో - ప్రజాజ్యోతి - ఏడ్ల సంజీవ్)

పోలీసు అధికారి భూమి కబ్జా... అపై మైనింగ్...
రాజు తలుచుకుంటే కోరడా దెబ్బలకు కొదవా అన్నట్లుగా మారింది. బిఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నేత అండతో ఓ రిటైర్డు పోలీసు అధికారి (అడిషనల్ ఎస్పీ) దామెదర్‌రెడ్డికి చెందిన భూమిని అక్రమంగా కబ్జా చేసుకున్నారు. అనుమతుల సంగతి ఏలా ఉన్న కబ్జా చేసి మరి మైనింగ్ నిర్వహించడం ఇక్కడ విశేషం. అ పోలీసు అధికారి ఏన్ని ఫిర్యాదులు చేసిన, ఆర్టిఐలో ధరఖాస్తు చేసిన పదేళ్ల పాటు పట్టించుకునే నాధుడు

మిగతా 2లో..

# ఇంత నిర్లక్ష్యమా?...

- వృధాగా పోతున్న నీరు...
- ప్రమాదపు అంచుల్లో విద్యార్థులు...
- పట్టించుకొని అధికారులు...



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వృధాగా పోతున్న నీరు దృశ్యం...

రుద్రూర్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల బోరు నుండి నీరు వృధాగా పోతున్నా కూడా పట్టించుకున్న

మిగతా 2లో..

# ఇంత నిర్లక్ష్యమా?...

(మొదటిపేజీ తరువాయి..)
నాదుడే కరువయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు. బోర్ మోటార్ కు ఆనుకుని కరెంటు వైరు కనెక్షన్ ఉంది. ఈ బోరు నుండి నీరు వృధాగా పోవడంతో పాఠశాల ఆవరణ బురదగా తయారైంది. విద్యార్థులు నీటిని త్రాగడానికి వచ్చేటప్పుడు ఆ కరెంటు వైరు తగిలి విద్యుత్ షాక్ కు గురయ్యే అవకాశాలు లేకపోలేదన్నారు. నీరు వృధాగా పోతున్న కూడా అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి నీటిని వృధాగా పోకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## డాక్టరేట్ సాధించిన అధ్యాపకుడికి సన్మానం.



(ప్రజా జ్యోతి నందిపేట్)
ఎక్కిస్వి సదికే హిందీ కహనియోమే నౌకరి సెషవర్గ్కి సమస్యయే' అనే అంశంపై డాక్టరేట్ సాధించిన అధ్యాపకుడికి నందిపేట్ మండల కేంద్రంలోని రెహమానియ మస్జిద్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు . మాక్లూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోధిస్తున్న నందిపేట్ గ్రామానికి చెందిన జాఫర్ కు హింది సబ్జెక్టు లో ఉస్మానియా యునివ ర్సిటీ నుంచి ఇటీవల డాక్టరేట్ లభించింది. 'ఎక్కిస్వి సదికే హిందీ కహనియోమే నౌకరి సెషవర్గ్కి సమస్యయే' అనే అంశంపై ఆయన పరిశో ధన చేసి పి ఇచ్ డి పొందారు. . తమ గ్రామ లోని రాజ్ నగర్ దుబ్బా కి చెందిన జాఫర్ రాష్ట్రస్థాయి గుర్తింపు పొంది డాక్టర్ బిరుదు పొందడం తమ కాలోని వాసులకు గౌరవంగా ఉందని మస్జిద్ కమిటీ మాజీ అధ్యక్షుడు రియాజ్ పేర్కొన్నారు. విద్యార్థులు , యువకులు అధ్యపకుణ్ణి ఆదర్శంగా తీసుకొని పట్టుదలతో చదివి విజయాలు సాధించాలనే ఉద్దేశంతో రహమానియ మస్జిద్ కమిటీ అధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేపట్టామని అధ్యక్షుడు షేక్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఆయ్యుబ్ కమిటీ సభ్యులు సలీం తదితరులు ఉన్నారు.


## వికలాంగులకు ట్రై సైకిళ్ళు పంపిణీ చేసిన బోధన్ ఎమ్మెల్యే


బోధన్,,, 17 ఫిబ్రవరి (ప్రజా జ్యోతి),
వికలాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేసిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి. బోధన్ ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో ఐదుగురు వికలాంగులకు ట్రై సైకిళ్లను బోధన్ ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు తన చేతుల మీదుగా వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వెలుగులోకి ఎన్ఎస్ఎఫ్ అక్రమ కబ్జాలు

(మొదటిపేజీ తరువాయి..)
రుడి అయింది. ఏలాంటి కెటాయింపులు లేకున్నప్పటికి నకిలీ పత్రాలను తయారు చేసి ఏకంగా రిజిస్ట్రేషన్లు చేయించి ఇతరులకు అమ్మకాలు జరిపారు. 2003 నుంచి 2012 వరకు జరిగిన ఈ తాతంగంతో పలువురికి చేతులు సైతం మారాయి. అయితే వీటిలో రెవెన్యూ శాఖ నుంచి తప్పుడు పత్రాలు తయారు చేసి రిజిస్ట్రేషన్లు చేయడం, మరోపక్క మున్సిపాలిటీ నుంచి ఇంటి నంబరు తీసుకొని అ ఇంటి నంబరు ప్రకారం రిజిస్రేషన్ చేసినట్లుగా గుర్తించారు. ఇలా పలువిధాలుగా ఎన్ఎస్ఎఫ్ స్థలాలను కబ్జా చేసుకొని రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ఇప్పటికే ఇద్దరి, ముగ్గురికి చేతులు మారినట్లు తెలుస్తుంది. 2015 తర్వాత ఎన్ఎస్ఎఫ్ భూముల లావాదేవిలు, రిజిస్ట్రేషన్లు నిలిపివేసారు. అయినప్పటికి పాత నంబర్లకు ప్రకారం రిజిస్ట్రేషన్లు చేయించారు. వీటిలో శక్కర్‌నగర్ కాలనీతో పాటు అచన్‌పల్లి శివారులోని స్థలాలు




Phone No: 08467- 220199
THE NIZAM SUGARS LIMITED
(Government Company)
(Registered Office: 5-10-174, "Shakar Bhavan", Fathe Maidan Road, Basheerbagh, Hyderabad - 500 004).
SHAKARNAGAR, BODHAN - 503 180, Dist. NIZAMABAD (T.S)
Ref: NSL/SKNR/03/139 Date: 05.09.2023

To,
The Sub Registrar,
Bodhan.
Sir,

Sub: - Nizam Sugars Limited - Shakkarnagar Camp Area - Quarters and open areas left with NSL - illegal encroachments and transfer of properties belongs to NSL - Registration with fake and forged documents - stop Registration of without proper documents - Reg.
Ref: - This office letter No. NSL/SKNR/03/137 Date: 29-11-2021

*****

I am to bring to your notice that the Nizam Sugars Ltd. is a Government Company having a Sugar Factory at Shakkarnagar, Bodhan. The factory management constructed several residential Quarters at Shakkarnagar and at different farms located in Bodhan, Yedapally, Renjal, Kotagiri Mandals etc., Due to privatisation of the factory some of the Quarters, open places and the factory premises were sold to the Nizam Deccan Sugars Ltd. Company. Some Quarters were allotted to the former employees of the factory. Still many of the Quarters/open places are left with NSL at Shakkarnagar, Pandu Farm area. List of vacant plots held by NSL at Shakarnagar and Pandu Farm were already communicated to you for your reference.

It is observed that some anti social elements in this area are creating fake and bogus documents and getting Sale Deeds registered in your office and applying for transfer of Title of the Quarters/open plots owned by NSL. Keeping this in view we were issuing NOCs on the Allotment orders of plots of Pandu Farm. But instances have come to our notice that the said anti social elements are securing and producing NOCs with forged signatures of the Incharge Core Committee in respect of even Balance plots left with NSL. A copy of such forged document secured by this office is enclosed herewith. The PF No. noted on this allotment order is not correct and the signature of Incharge Core Committee on the NOC is not genuine. Thus it is totally a bogus and forged document. Many such documents might be coming before you also for registration. It is necessary to evolve secure system to avoid such malpractices before registration of documents mainly in respect of NSL properties.

In view of the above serious irregularities noticed by us, it is decided not to issue any NOC's from this office henceforth. Instead, if any genuine allottee of NSL plots approaches you for registration of his/her plot, on request we will confirm or deny the fact of allotment of such plot to him/her by this Core Committee with an official letter addressed to you. This is only to curb illegal activities and to protect the Govt. properties from unlawful practices.

Yours faithfully,

Incharge Core Committee,
NSL, Shakarnagar, Bodhan.

Copy to the General Manager (Fin.), NSL, H.O., Hyderabad for information.
Copy to the Dist. Registrar, Nizamabad with a request to issue instructions to SRO, Bodhan.

ఉన్నట్లు సమాచారం. దీంట్లో రిజిస్ట్రేషన్ శాఖలోని సబ్ రిజిస్ట్రార్ల హస్తం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలా బోధన్‌లోని అక్రమార్కులు ఇష్టారాజ్యంగా స్థలాలకబ్జా చేసుకొని రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. వీటిని అత్యధిక రేటుకు ఇతరులకు అమ్ముకున్నారు. వీటిపై గత పదేళ్లుగా ఎవరు పట్టించుకోలేదు. కానీ ప్రజాజ్యోతి పత్రికలో వచ్చిన కథనంపై స్పందించిన కోర్ కమిటీ ఇంచార్జి అధికారి విశ్వనాథం అక్రమ కబ్జాలపై విచారణ చేపట్టారు. ఇప్పటికే ఫాండపార్మలోని 12 ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్లను వెలుగులోకి తీసుకువచ్చారు.



**చర్యలు తప్పవు.. :**
**ఇంచార్జి అధికారి విశ్వనాథం**

ఎన్ఎస్ఎఫ్ స్థలాలపై విచారణ చేస్తున్నాం. ఇప్పటికే పలుచోట్ల కబ్జాలు జరిగినట్లు గుర్తించాం. వెంటనే వారిపై చర్యలు తీసుకుంటాం. దీనిపై నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ మనుమంత్‌కు, ఎన్ఎస్ఎఫ్ కోర్ కమిటీకి నివేదిక ఇస్తారు. ఉన్నతాధికారుల సూచన మేరకు చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే బోధన్ సబ్ రిజిస్ట్రార్‌కు సైతం రాత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. ఎన్ఎస్ఎఫ్ స్థలాలకు సంబంధించిన ఏలాంటి రిజిస్ట్రేషన్లు చేయవద్దని వాటి వివరాలను తెలియజేసాం. అయితే ఇప్పటి వరకు జరిగిన కబ్జాలు, రిజిస్ట్రేషన్లు 2012 వరకు మాత్రమే జరిగాయి. వాటిపై విచారణ చేసి ప్లాట్ల రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తాం. ఎవరైనా ఎన్ఎస్ఎఫ్ భూములు, స్థలాల రిజిస్ట్రేషన్లు చేస్తామని చెపితే నమ్మవద్దని కోర్ కమిటీ ఇంచార్జి అధికారి విశ్వనాథం తెలిపారు.

# అక్రమ మైనింగ్‌లపై పోలీసుల దాడులు

(మొదటిపేజీ తరువాయి..)
కరువయ్యాడు. అయిన దీంట్లో అక్రమంగా మైనింగ్ చేస్తున్నారు. దీంట్లో డిజైనర్ క్వారీ పేరుతో ఏలాంటి అనుమతులు లేకుండా క్వారీ నిర్వహిస్తున్నారు. ఈ క్వారీ వల్ల సుమారు 8 మంది మరణించినట్లు అరోపణలు ఉన్నాయి. ప్రతి నెల గ్రామానికి రూ.4 నుంచి రూ.5 లక్షల మేరకు, అధికారులకు స్థాయిని బట్టి నెలసరి మాముళ్లు ఇవ్వడంతో ఇటువైపు కన్నెత్తి చూడటం లేదు. స్థానిక పోలీసుల నుంచి మొదలుకుంటే జిల్లా అధికారుల వరకు మాముళ్లు ఉన్నాయనే ప్రచారం కూడా ఉంది. అందుకే ఈ క్వారీవైపు అధికారులు రానేరారు అనేది స్థానికుల వాదన. ఈ భూమి వివరాల కోసం పోల్యూషన్ బోర్డు, మైనింగ్ అధికారులు ఏలాంటి వివరాలు ఇవ్వడం లేదు. చివరకు ఆర్టిఐలో ధరఖాస్తు చేసిన ఫలితం లేకుండా పోయింది. దీంతో సదరు అధికారి సీపీ కల్మేశ్వర్‌కు ఫిర్యాదు చేయడంతో అసలు బాగోతం బయటకు వచ్చింది. దీంతో ప్రత్యేక బృందాలతో దాడులు చేయించిన క్వారీ నిర్వహకులను అదుపులోకి తీసుకున్నారు.

## ఏం జరుగుతుంది...?

నిన్నటి వరకు బాల్కొండ నియోజక వర్గంలో అక్రమ మైనింగ్, ఇసుక మాఫీయా రణరంగంగా మార్చింది. పలుచోట్ల గ్రామ అభివృద్ధి కమిటీ (విడిసి)లను అడ్డం పెట్టుకొని ఇష్టారాజ్యంగా కొనసాగించారు. మెండోరా, కమ్మర్‌పల్లి, భీంగల్, పెద్దవాల్గోట్ ఇలా అక్రమంగా మైనింగ్ చేయడమే కాకుండా ఎదురు తిరిగిన, ఫిర్యాదులు చేసిన దాడులు చేసి మరి బెదిరింపులకు దిగారు. గతంలో జర్నలిస్టులను సైతం బహిరంగంగానే దాడులు చేసి చితకబాదారు. ఇలా పలుమార్లు రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల వారు ఫిర్యాదు చేసిన అధికారుల్లో స్పందన లేకుండా పోయింది. కానీ ఇటీవల పోలీసు శాఖ బాస్ ప్రత్యేకంగా వీటిపై దృష్టిసారించడం కొత్త చర్చకు దారి తీసింది. మరోపక్క విడిసిలపై సైతం సీపీ హుక్కుపాదం మోపడంతో మైనింగ్, ఇసుక అక్రమార్కులపై ఫిర్యాదులు చేసిన వారి సంఖ్య పెరుగుతుంది. విడిసిలపై సీపీ కొరడా ఝులిపించడంతో అయా ప్రాంతాల్లోని విడిసిలు వెనకడుగు వేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో ఊపందుకున్న చేరికలు

బోధన్... 17 ఫిబ్రవరి (ప్రజా జ్యోతి)
కాంగ్రెస్లో చేరికలు ఊపందుకున్నాయి. టిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయాక ఆ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ముగ్గు చూపుతున్నారు దీంతో కాంగ్రెస్ పార్టీలో చేరికలు పొందుకున్నాయి బోధన్ ఎమ్మెల్యే సమక్షంలో శు క్రవారం రోజు ఇరిగేషన్ వసతి గృహంలో బోధన్ మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఉపసర్పంచులు సొసైటీ చైర్మన్లు సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారికి సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు రాజీవ్ నగర్ తండా సంగం మీనార్పల్లి కుమ్మంపల్లి గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్లో చేరారు.



# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు...



రుద్రూర్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్ – 5 లో బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, జడ్పిటిసి నారోజీ గంగారాం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, మాజీ విండో చైర్మన్ పత్తి రాము, పార్టీ గ్రామ అధ్యక్షులు తోట్ల గంగారాం, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తోట సంగయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కపల్లి నాగేందర్, పత్తి నవీన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్ ప్రతిమ, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# కె సి ఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలి.

*కె సి ఆర్ జన్మదిన సందర్భంగా నందిగుడి లో పూజలు చేసిన బి ఆర్ ఎస్ నాయకులు.*



(ప్రజా జ్యోతి నందిపేట్)
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు నందిపేట్ మండల కేంద్రం లోని నందిగుడి లో భారత రాష్ట్ర సమితి నందిపేట్ మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి కె సి ఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉంటు ప్రజా జీవితం లో ఉండాలని ప్రార్థించారు. ఆ తర్వాత 70 మొక్కలు నాటరు. . రామరాజ్యం చూడలేదు కానీ కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో రామరాజ్యం చూసామని, నందిపేట్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షుడు మచ్చర్ల సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల ఎంపీపీ వాకిడి సంతోష్ రెడ్డి, జెడ్పిటిసి ఎర్రం ముత్యం, టౌన్ అధ్యక్షుడు భాస్కర్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాహసిల్దార్ గా ఎంఏ కలీం బాధ్యతలు స్వీకరణ

రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 17 : రెంజల్ మండల తహసిల్దారుగా ఎంఏ కలీం బాధ్యతలను స్వీకరించారు. శనివారం రెంజల్ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దారుగా విధులు నిర్వహించినటువంటి రామచందర్ ఇటీవల బదిలీపై జిల్లా కలెక్టర్ రేటుకు తరలి వెళ్లడంతో ఆయన స్థానంలో ఎంఏ కలీం బదిలీపై రావడంతో ఆయనకు పదవి బాధ్యతలను అప్పగించినట్లు రామచందర్ తెలిపారు.

# నారాయణ విద్యార్థిని శ్రీనిధి అభినందించిన కలెక్టర్, డిఇఓ



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 17: చిన్న వయసులో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ అన్నారు. నిజామాబాద్ నగరానికి చెందిన నారాయణ పాఠశాల విద్యార్థిని శ్రీనిధిని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, డీఈవో దుర్గాప్రసాద్ అభినందించారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ లు విద్యార్థిని శ్రీనిధి ని అభినందించి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ ను వారి చేతుల మీదుగా అందజేశారు. సుభాష్ నగర్ లోని నారాయణ పాఠశాలకు చెందిన శ్రీనిధి పిపి–1 విద్యార్థిని, పిన్న వయసులోనే 28 భారతీయ రాష్ట్రాల రాజధానులు, 9 జాతీయ చిహ్నాలు, ఐదు జ్ఞానేంద్రియాలు, గాయత్రి మంత్రం, గణితంలో రెండో ఎక్కాలను చదవడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించింది. చిన్న వయసులో ఇలాంటి రికార్డ్స్ సాధించినందుకు విద్యార్థిని శ్రీ నిధి మేధాశక్తిని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, డీఈఓ దుర్గ ప్రసాద్ అభినందించారు. మునుముందు ఇలాంటి రికార్డులు సొంతం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల తెలంగాణ జి ఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం శివాజీ పాటిల్, ప్రిన్సిపల్ జోష్న, విద్యార్థిని తల్లిదండ్రులు వెంకటేష్, సుష్మ రాణి తోపాటు పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థిని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం తాత్కాలిక చైర్మన్ నియామకం



సిరికొండ, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్
గత తొమ్మిదో తేదీన సిరికొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మైలారం గంగారెడ్డి పైన అవిశ్వాస తీర్మానం నెగ్గటంతో 9వ తేదీన నూతన చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నికలు జరగబోయే సమయంలో అత్యున్నత న్యాయస్థానం ఎన్నికల ను వాయిదా వేయాలని, అదేవిధంగా అవిశ్వాసం నెగ్గినప్పటికీ ఈనెల 15వ తేదీ వరకు రెండో బెంచిలో అప్పీలు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో మళ్లీ చైర్మన్ పదవి ఉత్కంఠ గా కొనసాగింది. శనివారం రోజున జిల్లా కోపరేటివ్ అధికారి ఆదేశానుసారంగా తాత్కాలిక చైర్మన్గా సీనియర్ డైరెక్టర్ నాయుడు చిన్నారెడ్డి కి చైర్మన్ బాధ్యతలు అప్పగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం నందు ప్రతి ఒక్కరు బాధ్యతతో పనులు నిర్వర్తించాలని బాధ్యతారాహిత్యంగా ఎవ్వరు మిగిలిన వారి పైన వేటు తప్పదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు గంగాధర్, లింగం, గోవింద్ బాబన్న, సాయిరి నరసయ్య, రాజు, సంతోష్ రెడ్డి, సీఈఓ మహమ్మద్ అలీ సిబ్బంది భూపతిరెడ్డి, గిరిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ ఆధ్వర్యంలో తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాల షీ-టీం యొక్క ప్రాముఖ్యతను అవగాహన కార్యక్రమం




నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 17: అయిదవ టౌన్ ఎస్సై ప్రవంతి మరియు అప్పారావు విచ్చేసి మాట్లాడుతూ, మహిళా భద్రతకు మార్గదర్శకులుగా నిలవడం, స్నేహపూర్వకమైన పోలీసింగ్ అందించాలి అనే పెద్ద లక్ష్యంతో, మహిళలకు పూర్తిగా సురక్షితమైన మరియు భద్రమైన వాతావరణాన్ని అందించాలనే ఆలోచనతో మరియు విద్యార్థినిల పట్ల వేధింపుల ను అరికట్టడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'షీ టీమ్స్'ను 2014 అక్టోబర్ 24న హైదరాబాద్ నగరంలో ప్రారంభించింది. మరియు 100 నంబరుకు ఫిర్యాదు చేయవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ అధ్యక్ష కార్యదర్శులు భూలోకం విజయకాంతరావు మరియు బంగారు వీర బ్రహ్మం,ప్రాజెక్టు చైర్మన్ కోటగిరి చంద్రశేఖర్, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ భార్గవి అధ్యాపకులు సుమాంజలి గారు మరియు షీ టీం కానిస్టేబుళ్లు పాల్గొనడం జరిగింది.

# కొనసాగుతున్న ఆశ్రమ వజ్రోత్సములు.




బాల్కొండ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 17 : మండలం కిసాన్ నగర్ గ్రామంలోని భగవాన్ శ్రీ సత్యానంద మహర్షి గీత భక్త జన ఆశ్రమ వజ్రోత్సవములు రెండవ రోజు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆశ్రమములో యజ్ఞం చేసి ప్రత్యేక పూజల అనంతరం సభ కార్యక్రమంలో మహాత్ములు , పీఠాధిపతులు పాల్గొని భక్తులనుద్దేశించి ప్రసంగించారు. మానవ జీవితంలో ప్రశాంతత కోసం ఆధ్యాత్మికత ఎంతో అవసరమని స్వామీజీలు ఉపన్యాసాలు చేశారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, సత్యానంద ఆశ్రమాల పీఠాధిపతులు శ్రీ ఆచార్య శ్రీహరి తీర్థ స్వామి, శ్రీ భువనేశ్వరి పీఠం శ్రీ కమలానంద భారతి స్వామి, విశోక తీర్థ స్వామి, మాత పరమేశ్వరి, సూర్య భాస్కరేంద్ర సరస్వతీ స్వామి, శివ నంద భారతి, నిత్యానంద భారతి స్వామీజీ, నిర్వాహకులు అంబల్ల శ్రీనివాస్, చిలుక జ్ఞానేశ్వర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. సుమారు వెయ్యి మంది భక్తులు హాజరయ్యారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 17 : తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు రఫిక్ ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి, ఆస్పత్రిలోని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు అహర్నిశలు కృషిచేసి, రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఏకార్ పాషా, రైతు సమన్వయ జిల్లా నాయకులు మౌలానా, బిఆర్ఎస్ నాయకులు తిరుపతి రాము, ముఖీద్, సుధాకర్, అబ్బయ్య, హనుమాన్లు (బుజ్జి), ప్రభాకర్, గంగాధర్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# పదవ తరగతి ఇంటర్నల్ మార్క్స్ పరిశీలించిన ఎంఈఓ



రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 17 : రెంజల్ మండలంలోని ఆదర్శ పాఠశాల మరియు తాడిబిలోలి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల ఇంటర్నల్ మార్క్స్ పరిశీలించినట్లు మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు తెలిపారు. శనివారం పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థుల యొక్క అంతర్గత మార్కులను సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులతో కలిసి పరిశీలించారు. విద్యార్థులు వారి యొక్క సబ్జెక్టుల నైపుణ్యత పై రికార్డ్ చేసినటువంటి వాటిని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్లు సోమలింగం గౌడ్, వెంకటలక్ష్మి, ప్రిన్సిపాల్ బలరాం, ప్రధానోపాధ్యాయులు రేఖ, ఉపాధ్యాయులు రాజేందర్ సింగ్, చిన్నప్ప, జైనుల్, సునీల్, నరసింగరావు, దాముల, సుష్మ, జ్యోతి, రవీందర్, సంధ్య, తదితరులు ఉన్నారు.

# సీజ్ చేసిన ఇసుకకు వేలంపాట

రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 17 : మండలంలో ఇటీవల సీజ్ చేసినటువంటి ఇసుకకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు తాహసిల్దార్ ఎంఏ కలీం తెలిపారు. శనివారం ఆయన పత్రికా ప్రకటనలో తెలుపుతూ మండలంలోని నీలా ,పేపర్ మిల్ గ్రామాలలో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను పట్టుకొని సీజ్ చేసిన ఇసుకకు వేలంపాట నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండు ట్రాక్టర్ల ఇసుక, మూడు టిప్పర్ల ఇసుక ను తాసిల్దార్ కార్యాలయంలో ఈనెల 22వ తేదీన వేలం వేయడం జరుగుతుందని, వేలంలో పాల్గొనవలసిన వారు డిడిని చెల్లించవలసి ఉంటుందని తాహసిల్దార్ పేర్కొన్నారు.

# ద్విచక్ర వాహనం చోరీ

**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఫిబ్రవరి 17**



ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని దుండగులు దొంగిలించడం జరిగింది.మాక్లూర్ మండలం చిక్లీ గ్రామానికి చెందిన సిరిగిరి రాజు కు చెందిన ఎన్ఎస్ 200 టిఎస్16ఎఫ్ఎఫ్ 8075 గల ద్విచక్ర వాహనం రోజు మాదిరిగానే వాకిట్లో హ్యాండిల్ లాక్ చేసి పెట్టడం జరిగిందని బాధితుడు తెలిపారు.గుర్తు తెలియని దుండగులు టాటా ఏస్ వ్యాన్ లో వేసుకొని వెళ్లినట్టు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యింది.బాధితుడు మాక్లూర్ ఠాణాలో పిర్యాదు చేయడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇసుక మొరం దందాలపై పైరావి



**మోర్తాడ్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 17:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఓ ముఖ్య నాయకుడు తహసిల్దార్ కార్యాలయం వద్ద ఇసుక మొరం తవ్వకాలపై పైరవీలు చేస్తున్నాడని వినికిడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు నెలలు కూడా గడవకముందే ఇలా పైరవీలు చేస్తే ఐదు సంవత్సరాలలో ఎన్ని పైరవిలు చేస్తాడు అని మండలంలోని ప్రజలు అనుకుంటున్నారు. ఒక పక్క ప్రభుత్వం ఇసుక మొరం తవ్వకాలపై కఠినంగా వ్యవహారిస్తామంటుంటే మరో పక్క ఈ నాయకుడు పైరవీలు చేస్తుండడం గమనార్వం ఇసుక మొరం తవ్వకాలకు ప్రభుత్వమే అనుమతులు ఇస్తే వినియోగదారుల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది జిల్లాలోని కొన్ని మండలాల పరిధిలో అనుమతులు ఇస్తే ఎటువంటి పైరవీలకు తావు లేకుండా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.

# ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశం

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 17:** నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల ది19నది ఉద్యోగ మేళా నిర్వహిస్తునట్లు జిల్లా ఉపాధి అధికారి శ్రీ సిరిమల్ల శ్రీనివాస్ గారు తెలియజేసినారు. ఇట్టి ఉద్యోగమేళాకు మెడ్ప్లస్ (MedPlus) నియామకాలు ఉద్యోగాలు ఫార్మసిస్ట్,జూనియర్ అసిస్టెంట్,ఆడిట్ అసిస్టెంట్, (Pharmacist,Jr.Assistant,Audit Assistant,CSA50)ఉన్నాయని తెలియజేసినారు. విద్యార్హత:SSC,Inter,Any Degree, pharmacy with PCI(Salary:10500/- to 25000 & Incentive &PF &ESI&Free Accomdation)ఆ పైన వయోపరిమితి 18 సం'ల నుండి 30 సం'ల వరకు ఉండవలెను. అసక్తి గల అభ్యర్థులు జిల్లా ఉపాధి కార్యాలయం, శివాజీ నగర్ నిజామాబాద్ జిల్లా ఉద్యోగమేళా ఉదయం 10-00 నుండి మధ్యాహ్నం 2-00 గం"ల లోపల తేదీ 19-02-2024 నాడు పాల్గొనగలరు ఇతర వివరములకు ది9581768413,99487 48428,,9959456793, ఫోన్ ద్వారా సంప్రదించగలరు. అభ్యర్థులు తమా బయో డేటా, ఆధార్ కార్డు, పాసుపోర్టు సైజు ఫోటో మరియు SSC సర్టిఫికేట్ తీసుకురాగలరు.

# డిటిఎఫ్ప్రధానకార్యదర్శిఆర్. రాజన్నఆకస్మికమరణందిగ్భ్రాంతికి గురిచేసింది- ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 17:** డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రాజన్న మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందని, తనకు సన్నిహిత మిత్రుడని, విద్యార్థి, ఉపాధ్యాయ,ఉద్యమంలో క్రియాశీల పాత్ర అభినందించదగిందని, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్. లింబాద్రి అన్నారు. నిన్నటి రోజు హైదరాబాదులో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మరణించిన ఉపాధ్యాయ నాయకుడు ఆర్.రాజన్న స్వగ్రామం మనోహరాబాద్ లో నేడు జరిగిన (మండలం జక్రన్ పల్లి) అంతిమయాత్రలో పాల్గొని రాజన్నకు నివాళు





లు అర్పించారు. ఈ అంతిమ యాత్రలో పాల్గొన్న డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి గారు మాట్లాడుతూ తండ్రి ఉద్యమ వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న రాజన్న గారు వారసత్వంగా వచ్చిన ఉద్యమస్ఫూర్తిని కొనసాగిస్తూ విద్యార్థి దశలో విద్యార్థి సంఘ నేతగా ఉపాధ్యాయ వృత్తిలో డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నేతగా 25 సంవత్సరాల ప్రస్థానంలో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి తన వంతు పాత్ర పోషించి సమాజానికి ఆదర్శప్రాయుడిగా నిలబడ్డారని ఆయన సేవలను లింగారెడ్డి గారు కొనియాడారు. రాజన్న లేని లోటు డిటిఎఫ్ కు పూడ్చలేని లోటు అని ఆయన ఉద్యమ స్ఫూర్తి ఆదర్శప్రాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ప్రభాకర్ గారు మాట్లాడుతు రాజన్న కుటుంబంతో యాభై యేళ్ళ అనుబంధ మని, చిన్నతనంలోనే విద్యార్థి ఉపాధ్యాయ ఉద్యమాల్లో తనదైన ముద్రవేశారని నేడు ఆయన లేని లోటు తీర్చలేనిదని ఉద్యమాలకు తీరని నష్టం అని సంతాపాన్ని తెలియజేశారు. ఈ అంతిమయాత్రలో డి టిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు, సామ్యూల్, శ్రీనివాస్ రెడ్డి, పి. శంతన్, టి. సుదర్శనం,ఎల్. శ్రీధర్, విజయరామరాజు ఎం. బాలయ్య , బి.దేవుల ఎన్.సి. ప్రభాకర్ వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులు వై. విజయ్ కుమార్. మోహన్ రెడ్డి, వెంకటేశ్వర గౌడ్, డి. సత్యానంద్, రమేష్, జి. సుధా%శీ%, సత్యనారాయణ, శ్రీకాంత్, ధర్మేందర్, ప్రతాప్, వివిధ ప్రజాసంఘాల నాయకులు బి.దేవరా%శీ%, ము, కిషన్, ఆల్ గౌట్ రవీందర్, అడ్వకేట్ సిద్ధిరాములు తో పాటు సుమారు 500 మంది అభిమానులు రాజన్న అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# విజయవంతమైన 'వన్ డిస్ట్రిక్ట్ - వన్ ఎగ్జిబిషన్'

## క్షేత్రస్థాయిలో ఉపయోగపడేలా వినూత్న ఆవిష్కరణల ప్రదర్శన

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 17:** తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ (టీఎస్ఐసి) ఆధ్వర్యంలో, నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ (నాబార్డు) తోడ్పాటుతో 'వన్ డిస్ట్రిక్ట్ - వన్ ఎగ్జిబిషన్' (ODOE) పేరిట శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రదర్శన విజయవంతమైంది. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు కొనసాగిన ఈ ప్రదర్శనను జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ లాంఛనంగా ప్రారంభించారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో రైతులు, వాటాదారుల ప్రయోజనం కోసం వారి విస్తరణను సులభతరం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఈ సందర్భంగా డీ.ఏ.ఓ తెలిపారు. గ్రామీణ, అట్టడుగు ఆవిష్కరణల కోసం మార్కెట్ను ఏర్పాటు చేయడం. కస్టమర్ ఎంగేజ్మెంట్, మాన్యుఫ్యాక్చరింగ్, మార్కెటింగ్, వాల్యూ చైన్ డెవలప్మెంట్ వంటి వివిధ అంశాలపై దృష్టి సారించడంతో, ఈ ఎగ్జిబిషన్ లబ్ధిదారులకు వినూత్న పరిష్కారాలను అన్వేషించడానికి, వాటిని అవలంభించడానికి ఆస్కారం కల్పించిందని అన్నారు. కాగా, రైతులు, విద్యార్థులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్పిఓలు), స్వయం



సహాయక బృందాలు, స్థానికులు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, క్షేత్రస్థాయిలో ఉపయుక్తంగా నిలిచే వివిద వినూత్న ఆవిష్కరణలను తిలకించారు. వాటి పనితీరు గురించి ఆవిష్కర్తలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విప్లవాత్మకమైన గ్రామీణ ఆవిష్కరణలు ప్రదర్శించడానికి ఈ కార్యక్రమం చక్కటి వేదికగా నిలిచింది. వ్యవసాయం, నీటిపారుదల, వ్యర్థాల నిర్వహణ, పాడి పరిశ్రమ, గ్రామీణాభివృద్ధి తదితర అంశాలలో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించేందుకు, మార్కెట్కు సిద్ధంగా ఉన్న, తక్కువ-ధర ఆవిష్కరణలను ప్రదర్శించడానికి 30 మంది పల్లె సృజన, ఆవిష్కర్తలు పోటీ పడ్డారు. రైతులు, వ్యవసాయ, అనుబంధ కార్మికులకు శారీరక శ్రమను తగ్గించడం, తక్కువ-ధర, స్థిరమైన పరిష్కారాలు, ఆవిష్కర్తలకు మార్కెటింగ్ సౌలభ్యం, వ్యాపార అవకాశాలపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ ప్రదర్శన ఆవిష్కర్తలు - లబ్ధిదారుల మధ్య విలువైన సంబంధాలను



సులభతరం చేయటమే కాక, రైతులు, స్థానిక సంఘాలు ఎదుర్కొంటున్న రోజువారీ సవాళ్లను పరిష్కరించడానికి, వినూత్న పరిష్కారాలను స్వీకరించి అమలు చేయడంపై చర్చలను ప్రోత్సహించాయి. ఈ కార్యక్రమంలో ఈడీఎం కార్తీక్, టీఎస్ఐసీ పీ.ఆర్ మేనేజర్ బుద్ధవరపు వాణి, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 17:** పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం తన చాంబర్లో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ నెల 28 నుండి మార్చి 19వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. అలాగే, పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 02 వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగుతాయని వివరించారు. ఇంటర్ పరీక్షలకు 35346 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 57 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, పదవ తరగతి పరీక్షలకు 22274 మంది విద్యార్థులకు గాను 143 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ ఆర్ఎం కె.జాన్ రెడ్డికి సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేరాలన్నారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ హితవు పలికారు. ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు. సమీక్షా సమావేశంలో డీఐఈఓ రఘురాజ్, జిల్లా విద్యాశాఖ పరీక్షల విభాగం సహాయ కమిషనర్ విజయభాస్కర్, ఆర్టీసీ ఆర్.ఎం కె.జాన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భేటీ పడవో -భేటీ బచావో కార్యక్రమంఅవగాహనా సదస్సు



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 17:** మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడవో పథకంలో భాగంగా జీవన నైపుణ్యాలు మరియు మానసిక ఆరోగ్యం మార్గదర్శక శిక్షణ కార్యక్రమం నిజాంబాద్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ , జూనియర్ కాలేజ్ నందు గల విద్యార్థినిలకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ఆర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ,సైకాలజిస్ట్ టీ. శిరీష గారు విచ్చేసి విద్యార్థినిలకు జీవన నైపుణ్యాల గురించి మరియు మానసిక ఆరోగ్య పరిస్థితుల గురించి వివిధ ఆక్టివిటీస్ ద్వారా వారి స్ట్రెస్ ఎలా కంట్రోల్ చేసుకోవాలి మరియు పరీక్ష సమయంలో నేర్చుకున్న దానిని ఎలా ప్రజెంట్ చేయాలి అనే విషయాల గురించి, సెల్ఫ్ అవేర్నెస్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ లో మి టూ మి, మి టూ , వెర్బల్ కమ్యూనికేషన్, నాన్ వెర్బల్ కమ్యూనికేషన్ ల గురించి పరీక్ష పర్వ్ గురించి సవివరంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిహెచ్ ఈ డబ్లు జిల్లా మిషన్ కోఆర్డినేటర్ స్వప్న స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్స్ లిటరసీ పుష్ప గారు ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ ఫెభా క్రిస్టినా గారు సిబ్బంది, విద్యార్థినిలు 320మంది పాల్గొనడం జరిగింది.

## హైకోర్టు న్యాయమూర్తికి ఘన స్వాగతం

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 17:** రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.తుకారాం శనివారం నిజామాబాద్ కు హాజరైన సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జిల్లాకు కొత్తగా రెండు సివిల్ కోర్టులు మంజూరయ్యాయి. కొత్తగా ఏర్పాటైన అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి(అదనపు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి), ఐదో అదనపు జూనియర్ సివిల్ జడ్జి(ఐదో అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్) కోర్టులను హైకోర్టు న్యాయమూర్తి ఎన్.తుకారాం జిల్లా కోర్టుల భవన సముదాయంలో ప్రారంభించారు. ముందుగా ఆయన స్థానిక రోడ్లు – భవనాల శాఖ అతిథి గృహం వద్దకు చేరుకోగా, జిల్లా జడ్జి కె.సునీత, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, అదనపు డీసీపీ జయరాం, ఆయా శాఖల జిల్లా అధికారులు, న్యాయ శాఖ అధికారులు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా జడ్జి, కలెక్టర్, అదనపు కలెక్టర్లతో హైకోర్టు న్యాయమూర్తి అతిథి గృహంలో కొద్దిసేపు భేటీ అయ్యారు. అంతకు ముందు ఆయన పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.



## బీడీ కార్మికులకు పెరిగిన కరువు భత్యం (వీడీఏ) అమలు చేయాలి

**వనమాల కృష్ణ,**
**తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టి.యు)**



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 27: బీడీ కార్మికులందరికీ పెరిగిన కరువు భత్యం (వీడీఏ) అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టి.యు) ఆధ్వర్యంలో బీడీ కంపెనీ యజమానుల సంఘం అధ్యక్షుడు హెచ్.పీ ప్రకాష్ ఉపాధ్యాయ నోటీసు అందివ్వడం జరిగింది.దఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టీ.యు) రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గల బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల కార్మికులకు కరువు భత్యం (వీడీఏ) పెరిగిందన్నారు. వినిమయ ధరల సూచి 1696 నుండి1809 పాయింట్లకి పెరిగిందని తెలిపారు. అంటే 113 పాయింట్లు పెరిగాయని,1994 అగ్రిమెంట్ ప్రకారం పాయింటుకు 10 పైసల చొప్పున, 11 రూపాయల 30 పైసలు పెరిగిందని తెలిపారు. ఈ పెరుగుదల 2024 ఏప్రిల్ 01 నుండి అమలులోకి వస్తుందని తెలిపారు. బీడీలు చుట్టే కార్మికులకు 1000 బీడీలకు కరువు భత్యం(విడిఏ) 11.30 పైసలు గాను పెరిగి 245 రూపాయల 08 పైసలు అవుతుందన్నారు. అదికూడా 2024 ఏప్రిల్ 01 నుండి అమలు చేయాలని తెలిపారు. నెలసరి జీతాల ఉద్యోగులైన బీడీ సార్టర్, ఆకు, తంబాకు పంచేవారు, గుమస్తాలకు, అకౌంటెంట్లకు, బట్టీవాల, చెన్నీవాల, గంపవాల, వాచ్ మెన్ లకు నెలకు 339 రూపాయల చొప్పున పెంచి 2024 ఏప్రిల్ ఒకటో తేదీ నుండి అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీడీ ప్యాకర్లకు ఒక్కరోజు పనికి 11 రూపాయల 30 పైసలు చొప్పున వివిధ రకాల నమూన బీడీ ప్యాకింగ్ కలిగిన లక్ష బీడీ ప్యాకింగుకు కరువు భత్యం ఎంత అనేది నిర్ణయించబడుతుందని తెలియజేశారు. పెరిగిన కరువు భత్యం రాష్ట్రంలోని 07 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. కాబట్టి పెరిగిన కరువు భత్యం అమలు చేయించుటకు పోరాడాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఇఫ్టు ) రాష్ట్ర కమిటీ బీడీ కార్మికులందరికీ పిలుపునిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్, జిల్లా అధ్యక్షులు డి.రాజేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకన్న, జిల్లా నాయకులు బి.లింగం పాల్గొన్నారు.

## కులగణన నిర్ణయం తో బీసీలకు తొందరగా న్యాయం చేయండి



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 17:** బిసి లను బలోపేతం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న 'కుల గణన నిర్ణయం' తో బీసీలకు తొందరగా న్యాయం జరిగేలా చూడాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగందుల మురళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ఉన్న జనాభాలో బీసీలు ఎంతమంది ఉన్నారు. ఎన్ని రకాల కులాల వారు ఉన్నారు, వారు ఏ వృత్తులలో పనిచేస్తున్నారు, అనే అంశాల పైన గత ప్రభుత్వం 'సమగ్ర కుటుంబ సర్వే' నిర్వహించిన విషయం విదితమే దానిని రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని, బీసీలకు తొందరగా న్యాయం చేకూరేలా చూడాలని, దాని ద్వారా ఇప్పుడున్న ప్రభుత్వానికి కొంత సులుబాతరమవుతునే, బీసీ లకు తొందరగా న్యాయం జరిగే అవకాశం ఉంటుందని, ఆ సర్వేను కూడా పరిగణలోకి తీసుకొని బీసీలకు, విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగె విధంగా ను, బీసీ లకు తొందరగా న్యాయం చేయాలని కోరారు.

## టిఎన్జీవోస్ క్యాలెండర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్




**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 17:** టిఎన్జీవో జిల్లా కార్యాలయం నందు ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, అలుక కిషన్ గారి అధ్యక్షతన,, టీఎన్జీవోస్ టీజీవో , క్లాస్ 4 సంఘాల క్యాలెండర్ ఆవిష్కరణ మహోత్సవము ఏర్పాటు చేయడం జరిగింది... ఇట్టి కార్యక్రమానికి మహేష్ కుమార్ గౌడ్ ,మాజీ శాసన మండలి సభ్యురాలు ఆకుల లలిత ముఖ్య అతిథులుగా విచ్చేసి టీఎన్జీవో క్యాలెండర్ ను ఆవిష్కరించారు అనంతరం అధ్యక్ష ఉపన్యాసంలో శ్రీ అలుక కిషన్ గారు మాట్లాడుతూ స్వతంత్రం పూర్వం నుండి ఉన్నటువంటి టీఎన్జీవో గత చరిత్రను కూలంకషంగా వివరించి సభ ప్రాంగణాన్ని మంత్రముగ్ధుల్ని చేసి ఉద్యోగుల సమస్యలపై గౌరవ ముఖ్య అతిథులకు విన్నవించారు అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.... వివిధ ఉద్యోగ సంఘాల క్యాలెండర్లను ఒకే వేదికపై మూకుమ్మడిగా ఆవిష్కరించుటకు ఏర్పాటుచేసిన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ గారిని అభినందిస్తూ... అధికారులు , ఉద్యోగులందరూ ఐక్యంగా ఉన్నామని తెలియజేసే వేదిక ఇదని కొనియాడారు, గత ప్రభుత్వంలో అధికార, ఉద్యోగులందరూ అణిచివేతకు గురైనరని మరియు వారి జీతభత్యాలు, సప్లమెంటల్ పేమెంట్లు గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న బిల్లులన్నీ త్వరలో ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయుటకు నా వంతుగా కృషి చేస్తానని, ఉద్యోగుల సమస్యలన్నింటిని టిఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో సమన్వయం పరచుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గౌరవ ముఖ్య అతిథుల ఎంప్లాయ్ చేసి పక్షాన గజములతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేసిన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ గారి బృందం... ఇట్టి కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ కో చైర్మన్,టీజీవో జిల్లా అధ్యక్షులు శ్రీ సంఘం అమృత్ కుమార్ గారు, ఉమ్మడి జిల్లాల కార్యదర్శులు నేతికుంట శేఖర్ గారు,బి . సాయిలు టీజీవో జిల్లా కార్యదర్శి హనుమంత్ రెడ్డి టీజీవో కేంద్ర బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి గారు, టీఎన్జీవో కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్, ఎం.సతీష్, క్లాస్ 4 సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అజ్మీర రాంజీ, గొండ స్వామి,టీజీవో జిల్లా కార్యవర్గ సభ్యులు దేవి సింగ్, రాములు, వినయ్ కుమార్, లావణ్య, పద్మా భార్గవి, టీఎన్జీవో అన్ని యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు సుమన్ కుమార్, దినేష్ బాబు, కొంకి జాన్ శుభాకర్, రమేష్, షికారి రాజు, రాజశేఖర్ ,టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు, కేపీ సునీత ,గ0గకిషన్, సత్యం ,జాఫర్ హుస్సేన్, వసుమతి దేవి ,అతీక్, మాణిక్యం, నటరాజ్ గౌడ్, సంజీవయ్య, ఉమా కిరణ్ ,నిరంజన్ గౌడ్, మంజుల, విజయలక్ష్మి, టీఎన్జీవో సలహాదారులు ఆకుల ప్రసాద్ గారు ,బండి నరహరి గారు మరియు అన్ని శాఖల అధికారులు ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## బిజెపి జాతీయ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న జిల్లా నేతలు

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 17:** జాతీయ కౌన్సిల్ సమావేశం లో పాల్గొన్నా నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు దినేష్ , మెదక్ పార్లమెంట్ పరారీ బస్వా లక్ష్మీ నరసయ్య , జగిత్యాల జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ గారు, పార్లమెంట్ కన్వీనర్ గద్ద బొమ్మన గారు , ఆర్మూర్ ఎం మ్మెల్యే , కామారెడ్డి ఎం మ్మెల్యే , మరియు తదితరులు పాల్గొన్నారు.

